प्रेस प्रकाशनी PRESS RELEASE

भारतीय रिज़र्व बैंक
RESERVE BANK OF INDIA

वेबसाइट : www.rbi.org.in/hindi
Website : www.rbi.org.in
ई-मेल/email : helpdoc@rbi.org.in

संचार विभाग, केंद्रीय कार्यालय, शहीद भगत सिंह मार्ग, फोर्ट, मुंबई-400001
**Department of Communication**, Central Office, Shahid Bhagat Singh Marg, Fort, Mumbai-400001 फोन/Phone: 022- 22660502

तేదీ: 23/11/2023

# గుజరాత్ రాష్ట్రంలోని హిమ్మత్ నగర్ కు చెందిన "సర్వోదయ నాగరిక్ సహకారి బ్యాంక్ లిమిటెడ్" పై అపరాధ రుసుమును విధించిన భారతీయ రిజర్వ్ బ్యాంక్

'ప్రాథమిక (పట్టణ) సహకార బ్యాంకుల ద్వారా ఇతర బ్యాంకుల ధరావత్తు సేకరణ' కు సంబంధించి భారతీయ రిజర్వ్ బ్యాంకు జారీచేసిన మార్గదర్శకాలకు విరుద్ధంగా ప్రవర్తించిన కారణం వల్ల గుజరాత్ రాష్ట్రంలోని పంచమహల్ జిల్లా వెజల్ పూర్ నందలి "ది వెజల్ పూర్ నాగరిక్ సహకారి బ్యాంక్ లిమిటెడ్" మీద భారతీయ రిజర్వ్ బ్యాంక్ 13-10-2023 తేదీన విడుదల చేసిన ఉత్తర్వుల ప్రకారం రూ 1,00,000/- (ఒక లక్ష రూపాయలు మాత్రమే) అపరాధ రుసుమును విధించింది. బ్యాంకుల నియంత్రణ చట్టం లోని 1949 లోని 47 A (1)(C), 46 (4)(I) మరియు 56 విభాగాల లోని నిబంధనలకు అనుగుణంగా భారతీయ రిజర్వ్ బ్యాంకు తనకు సంక్రమించిన అధికారాలను ఉపయోగించుకుంటూ ఈ అపరాధ రుసుమును విధించింది.

నియంత్రణ సమ్మతిలో జరిగిన లోపాల ఆధారంగా ఈ చర్య తీసుకోబడింది. అంతే కానీ బ్యాంకు యొక్క ఖాతాదారులు జరుపుతున్న లావాదేవీలు, ఒప్పందాల పై ఈ చర్య ఎటువంటి ప్రభావం చూపదు.

**నేపథ్యం**:

ఈ బ్యాంకు యొక్క ఆర్థిక స్థితిగతుల పై 31-03-2022 తేదీన భారతీయ రిజర్వ్ బ్యాంకు చట్టబద్ధమైన విచారణ జరిపింది. విచారణ నివేదిక, బాధక అంచనా నివేదిక మరియు దీనికి సంబంధించిన అన్ని ఇతర అంశాలను కూలంకషంగా పరిశీలించిన మీదట ఈ బ్యాంకు యొక్క లోపాలపై తగిన చర్య ఎందుకు తీసుకోనకూడదో వివరించ వలసినదిగా ఒక నోటీసును జారీ చేసింది.

ఈ నోటీసుకు బ్యాంకు వారు పంపిన ప్రత్యుత్తరము, వ్యక్తిగత సమర్పణల ఆధారంగా ఈ బ్యాంకు భారతీయ రిజర్వ్ బ్యాంకు రూపొందించిన మార్గదర్శకాలకు విరుద్ధంగా ప్రవర్తించినట్లు నిర్ధారించి బ్యాంకు పై అపరాధ రుసుమును విధించింది.

**(యోగేష్ దయాళ్)**
ముఖ్య నిర్వహణ అధికారి

**పత్రికా విడుదల: 2023-2024/1339**